గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ కె.సి.భాను

మరియు

గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ ఎం.సీతారామ మూర్తి

సి.ఎం.ఎ.నెంబరు.62/2015

---

తీర్పు:- (గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ కె.సి.భాను ద్వారా వెలువరించడమైనది)

ప్రధాన జిల్లా జడ్జి, వరంగల్, ఆర్బిట్రేషన్ ఓ.పి.నెంబరు.843/2012లో 17-11-2014 తేదీన జారీ చేసిన ఉత్తర్వును వ్యతిరేకించుచూ,ఆర్బిట్రేషన్ అండ్ కన్సిలీయేషన్ యాక్ట్ -1996, సెక్షన్ 37 క్రింద దరఖాస్తుదారుడు/ క్లెయిమ్ పిటిషనరు, ప్రస్తుత సివిల్ మిస్లేనియస్ అప్పీలును దాఖలు చేసెను.

**2.** సంవత్సరానికి 23.50% నిర్దిష్ట వడ్డీతో సహా, రూ.10,584/- రూపాయలు చొప్పున ముప్పది సమానమైన నెలసరి వాయిదాలలో తిరిగి చెల్లించుటకు, ఒక్కొక్కటి తేది.07-05-2008న మొదలై, 07-10-2010 నాటికి ఆఖరి వాయిదా చెల్లించునట్లు, ప్రస్తుత అప్పీలుదారుడు-1, ప్రతివాది నెం.1 నుండి, తిరిగి చెల్లించుటకు అంగీకరించుచూ రెండు లక్షల రూపాయలు మొత్తమును ఋణముగా తీసుకోనెను.అప్పీలుదారులు నెంబర్లు. 2 మరియు 3 ఆ మొత్తమునకు హామీదారులుగా ఉన్నారు.బాకీగా ఉన్న మొత్తములో, రూ.68,882/- మాత్రమే తిరిగి అప్పీలుదారులచే చెల్లించబడెను. మరియు ఆ తరువాత, మిగిలిన బాకీ మొత్తమును చెల్లించుటలో ఉపేక్షకు పాల్పడెను.బాకీ ఉన్న మొత్తము సొమ్మును చెల్లించవలెనని 16-05-2011న, ప్రతివాది నెంబరు.1, అప్పీలుదారులకు డిమాండు నోటీసు జారీ చేసెను. మరియు అటువంటి డిమాండును పూర్తి చేయనట్లైతే, వివాద పరిష్కారము కొరకు రెండవ ప్రతివాది- ఆర్బిట్రేషన్ కు వ్యాజ్యం పంపబడును.అప్పీలుదారుల నుండి ప్రతిస్పందన లేనందున, క్లెయిమ్ పిటిషను తేది నుండి, సొమ్ము తిరిగి ఖర్చుల వరకు, సంవత్సరానికి

36% భవిష్య వడ్డీతో పాటు మరియు ఖర్చుల కొరకు, ప్రతివాది నెంబరు.1, రూ.3,71,647/-లకు అవార్డు జారీ చేయవలెనని కోరుతూ, వివాదమును ప్రతివాది నెంబరు.2 వద్దకు తీసుకు వెళ్లేను.చాలినంత అవకాశం ఇవ్వబడినప్పటికీ, ఒకే ఆర్బిట్రేటర్ ముందు హాజరగుటకు ఎంచుకొన లేనందున, ఆర్బిట్రేషన్ కేసు నెంబరు.105/2011 లో 24-05-2012న అవార్డు జారీ చేయబడినది. మొదటి ప్రతివాది ఇ.పి.నెంబరు.325/2012ను కూడా దాఖలు చేసెను మరియు అది వరంగల్, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో పెండింగులో ఉన్నది.ఈ అవార్డును సవాలు చేస్తూ, వరంగల్, ప్రిన్సిపాల్ జిల్లా జడ్జి సమక్షమున ఎ.ఆర్.ఓ.పి.నెం.843/2012 దాఖలు చేసెను మరియు అది కొట్టివేయబడినది. దీని వలన వ్యధితుడైన, క్లెయిమ్ పిటిషనరు ప్రస్తుత అప్పీలు దాఖలు చేసెను.

**3.** ఇరు వర్గాల వాదనలు వినడమైనది.

**4.** క్లెయిమ్ పిటిషనరు యొక్క ప్రాజ్ఞులు న్యాయవాది అవార్డుగా ఇవ్వబడిన సొమ్మును,సమానమైన ఆరు వాయిదాలలో చెల్లించుటకు అంగీకరించెను, దానిపై మొదటి ప్రతివాది యొక్క ప్రాజ్ఞులు న్యాయవాది దానికి అభ్యంతము లేనట్లుగా తెలిపెను. అందువలన అవార్డు చేయబడిన సొమ్మును వడ్డీ మరియు ఖర్చులతో పాటుగా, ఆరు సమానమైన, వాయిదాలలో చెల్లించవలెనని అప్పీలుదారుడు ఆదేశించినారు.తొలి వాయిదా, 10వ తేది, మార్చి 2015, నాడు లేక ముందుగా గాని చెల్లించవలెను మరియు మిగిలిన వాయిదాలను ప్రతి నెల తదుపరి 10వ తేది లేక అంతకు ముందుగా గాని చెల్లించవలెను. అంగీకరించినట్లుగా, ఒక వాయిదా చెల్లించుటలో విఫలమైనా కూడా, అమలు చేయు కోర్టు చర్యలు తీసుకొనవచ్చును అంతవరకు, అమలు పర్చు కోర్టు యొక్క చర్యలు నిలిపి ఉంచవలెను.

**5.** పైన పేర్కొన ఆదేశముతో, సివిల్ మిస్లేనియస్ అప్పీలు పరిష్కరించబడినది.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేవు.ఈ

అప్పీల్ లో పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే ముగించబడినవి .

న్యాయమూర్తి కె.సి.భాను

న్యాయమూర్తి ఎం. సీతా రామ మూర్తి

తేదీ: 24.02.2015